
## బంజారుల సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ

5



ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం । 4 । జూలై । 2025 పేజీలు 6



## మంచి మనసున్న నాయకుడు ఎమ్మెల్యే మదన్మోహన్

పేదల బతుకులు వారి స్థితిగతులను గమనించి ఎండలో ఎండి వానలో నడుస్తూ జీవించేవారు కుటుంబ సభ్యులతో కంటినిండా నిద్రించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిన కుటుంబానికి అండగా నిలుస్తూ నిస్వార్థంతో సహాయం చేసి మంచి మనసున్న నాయకుడు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు అన్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పేదలకు నమ్ముకొని కార్యకర్తలను కాపాడుకొని వారి కష్టాలను గుర్తించే నాయకుడు ఎమ్మెల్యే అన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని అనేక కుటుంబాలు పూరి గుడిసెలో, రేకుల షెడ్డులో నివాసం ఉంటూ ఉరుములు మెరుపుల సహాయంలో బిక్కుబిక్కుమంటూ గడిచి పేద కుటుంబానికి ఇల్లు మంజురూ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు నిరుపేదలు మర్చిపోరు.

కాంగ్రెస్ మండల అధ్యక్షులు కురుమ సాయి బాబా



# సంక్షేమమే సంకల్పం

6

లబ్ధిదారుల సొంతింటి కలకు ఎమ్మెల్యే మదన్ మోహన్ సహకారం

లబ్ధిదారుల ఖాతాలో నిధులు జమ

హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

అభివృద్ధి పథంలో పైలెట్ గ్రామాలు

పేదల స్వగృహ కలను సహకారం చేసిన ఇందిరమ్మ ఇల్లు

# ప్రతి సెకనుకు రెండు యూనిట్ల రక్తం అవసరం

**రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయం**

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 3, (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సహకార బ్యాంకులో సహాయ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎల్లారెడ్డి కేంద్రానికి చెందిన లింగయ్య గారి సాయి ప్రణీత్ గౌడ్ మానవత దృక్పథంతో ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సెకనుకు రెండు యూనిట్ల రక్తం అవసరం ఉన్నదని ప్రతిరోజు 30 మిలియన్ల రక్తాన్ని వివిధ అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి అందజేయడం జరుగుతుందని అన్నారు. 2007లో ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందజేయడం కోసం ప్రారంభించిన రక్తదాన కార్యక్రమాలు నేటికీ రాష్ట్రమంతా విస్తరించి ప్రతిరోజు ఐదు నుండి పదిమందికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి కృషి చేస్తున్నామని రక్త దాతలు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని ఎలాంటి సంబంధం లేకపోయినా రక్తసంబంధంతో ప్రాణదాతలుగా నిలుస్తున్న రక్తదాతలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు, రక్తదానం చేసిన సాయి ప్రణీత్ కి ప్రశంస పత్రాన్ని అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు పర్వ వెంకటరమణ,లింగయ్య గారి మహేందర్ గౌడ్ లు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు పరామర్శ

గాంధారి ఆగష్టు 3(ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని గౌరారం కలాన్ గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు శ్రీనివాస్ మరియు సంతోష్ ల తల్లి మరణం పట్ల బీజేపీ రాష్ట్ర నాయకులు హరాలే తానాజీ రావు సంతాపం తెలిపారు. ఆయనతో పాటు కాశీరం, ఎల్లప్ప, రమేష్, సాయిరాం మరియు ఇతర కార్యకర్తలు కూడా ఉన్నారు. వీరంతా దివంగత వృద్ధురాలి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధారి మండలంలోని మహాదేవ్ పల్లి గ్రామానికి చెందిన భాస్కరరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ జడ్పిటిసి హరలే తానాజీ రావు, ఆయన కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. భాస్కరరావుకు ఉన్న ఇద్దరు కూతుర్ల బాధ్యతలను తనే స్వయంగా చూసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం నుండి అందాల్సిన అన్ని పథకాలు సకాలంలో వారికి అందేలా కృషి చేస్తానని కూడా హామీ ఇచ్చారు.



## మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గోవర్ధన్

రాజంపేట ఆగస్టు 3 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ గుర్రాల రవి కుటుంబాన్ని ఆదివారం కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పరామర్శించారు. అయిదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన గుర్రాల రవి తండ్రి గుర్రాల పెద్ద బాలయ్య మరణవార్త తెలుసుకొని, గంప గోవర్ధన్ ప్రత్యేకంగా వచ్చి బాధిత కుటుంబానికి సాంత్వన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "తండ్రి లేని లోటు పూడ్చలేనిది. కానీ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా మనోధైర్యంతో ముందుకు సాగాలి" అని కుటుంబ సభ్యులను అభ్యుద్దేశించి ఆకాంక్షించారు. అనంతరం గుర్రాల పెద్ద బాలయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నీరుడి శంకర్, జూకంటి మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆమిదాల రమేష్, దుబ్బని శ్రీకాంత్, మచ్చ భాస్కర్, సింహం తదితర బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆగంతకుల మాయమాటలు నమ్మవద్దు

నిజాంసాగర్ ప్రజా జ్యోతి ఆగస్టు 3 నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావు పల్లి గ్రామంలో ఆదివారం సైబర్ నేరాలపై గ్రామస్థులకు ఏఎస్ఐ సాయిలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ.. గుర్తుతెలియని వ్యక్తులు మీ ఇంటి వచ్చి మీకు అదృష్టం ఫలిస్తుంది అది చేయాలి ఇది చేయాలని చెప్పే మోసగాళ్ల మాయమాటలు నమ్మవద్దని, గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా గుర్తు తెలియని వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన గ్రామస్థులకు సూచించారు. గ్రామంలో తప్పనిసరిగా ప్రధాన వీధుల వద్ద, షాపుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మందితో సమానమని, సీసీ కెమెరాలతో నేరాలను రికట్టవచ్చని, తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్థులు ఉన్నారు.





## ఏ ఈ ఓ లేక రైతుల అవస్థలు

భిక్కనూరు ఆగస్ట్ 3( ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో గత రెండు నెలల నుండి వ్యవసాయ అధికారి లేకపోవడంతో రైతులకు కావలసిన సలహాలు సూచనలు ఇచ్చి అధికారులు లేక గ్రామ ప్రజలు రోజు రైతు వేదిక దగ్గరకు వచ్చి వెళ్ళుతున్నారు.రైతు వేదికకు తాళం వేసి ఉండడంతో రైతు వేదికలో ఏఈఓ ఒక ప్రైవేట్ వ్యక్తిని నియమించుకొని వారి ద్వారా రైతులకు సూచనలు ఇస్తున్నారు. దీని ద్వారా ఆ ప్రైవేట్ వ్యక్తి అధికారిగా వ్యవహరిస్తున్నాడని, అవగాహన లేని వ్యక్తులు అధికారం తీసుకుంటే , రైతులు గందరగోళానికి గురవ్వాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.గ్రామ ప్రజలు ఏఈఓ పెర్మనెంట్గా రోజు వచ్చేటట్టు చూడాలని ప్రైవేట్ వ్యక్తులను తొలగించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సంపర్క్ అభియాన్ కార్యక్రమం

భిక్కనూరు ఆగస్ట్ 3 (ప్రజా జ్యోతి) ఈరోజు భిక్కనూరు మండలంలో బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం చేపట్టారు.మండలంలోని బూతులలో ఇంటింటి ప్రచారం చేస్తూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ..డోర్ స్టిక్కర్లు మరియు కరపత్రాలను అందజేస్తూ గ్రామాలలో 100% నల్లా నీరు మరుగుదొడ్ల నిర్మాణం,మరియు ఉచిత రేషన్ బియ్యం పంపిణీ, అలాగే యువత భవిత కోసం ముద్రా యోజన, యువతకు ఉపాధి, ముఖ్యంగా రైతులకు ఎరువుల గోస తీరేలా రామగుండం నిర్మల కర్మాగారం పునరుద్ధరణ, అదేవిధంగా తెలంగాణకు అత్యాధునిక సాంకేతికతో 5 వందే భారత్ రైలు కేటాయింపు, ముఖ్యంగా మహిళల కట్టెల పొయ్యి నుండి విముక్తి కల్పిస్తూ ఉజ్వల గ్యాస్ యోజన పథకం, ద్వారా గ్యాస్ సిలిండర్ల పంపిణీ ,చట్టసభల్లో 33% రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్ రద్దు, వంటి కీలక నిర్ణయాలతో మహిళా సాధికారత బిజెపి గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యమని నినాదంతో ముందుకు వెళు తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి నాయకులు ,మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు గంధం నర్సింలు, సురేష్ మాడ ,రంజిత్ గంధం, రాము ,ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఓ బి సి మోర్చా ఉపాధ్యక్షులు యాదగిరి గౌడ్ ,జిల్లా కార్యదర్శి రెడ్డి గారి రమేష్ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి పొన్నాల రంజిత్ ,విలాస్ రెడ్డి, బిజెపి నాయకులు ,మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## బాధితులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

సదాశివనగర్ ఆగస్టు 3 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం వజ్జాపల్లి గ్రామానికి చెందిన మలిదశ ఉద్యమకారుడైన ఎల్లయ్య అలాగే ఇటీవల గొల్ల మల్లయ్య మనుమడు ప్రమాదానికి గురి కావడంతో వారి ఇంటికి వెళ్లి బాధితులను బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, మండల సీనియర్ నాయకుడు దొడ్లే రవి, మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రావు, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామారావు, ఆంజనేయులు, మహిపాల్ రావు తదితరులు పాల్గొన్నారు



## తాన్ సింగ్ నాయక్‌కు ఘన సత్కారం

గాంధారి ఆగష్టు 3(ప్రజాజ్యోతి) లబానా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్ 'చలో ఢిల్లీ' యాత్రను విజయవంతంగా ముగించుకుని తిరిగి వచ్చిన సందర్భంగా గాంధారి మండలం, చేద్మల్ తాండా నాయకులు, యువకులు మరియు గ్రామస్తులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఆదివారం రోజు జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో, ఎస్టీ రిజర్వేషన్ల కోసం గత నెల 26న ప్రారంభమైన 'చలో పార్లమెంట్' యాత్ర విజయవంతంగా ముగిసినందుకు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. తాన్ సింగ్ నాయక్‌ను శాలువాతో సత్కరించి, తమ సంఘం కోసం ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా తాన్ సింగ్ నాయక్ మాట్లాడుతూ, చేద్మల్ లబానా సమాజ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. లబానా సమాజాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి తాను నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో తాండ పెద్ద నాయకులు, యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఇల్లు నిర్మించుకోమన్నారు.. బిల్లు ఇవ్వమంటున్నారు



సదాశివనగర్ ఆగస్టు 3 (ప్రజాజ్యోతి) ఇల్లు నిర్మించుకోమన్నారు.. బిల్లు ఇవ్వమంటున్నారని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. సదాశివనగర్ మండలం వజ్జాపల్లి గ్రామంలో పలువురు లబ్ధిదారులను బిఆర్ఎస్ నాయకులు కలవగా పలు ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. మండలంలోని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసి 100కు పైగా ఇల్లు మంజూరు చేశారు. అందులో 20 మంది లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణానికి నాలుగు నెలల క్రితం క్రితం అధికారులు పోసిన ముగ్గు ప్రకారం ఇల్లు నిర్మించుకుంటున్నారు. ఆ తర్వాత ఇంటి పనులు నడుస్తుండగా అధికారులు వచ్చి10 ఫీట్లు ఎక్కువైందని ఈ ఇండ్లను రద్దు చేస్తామని ప్రకటించడంతో లబ్ధిదారులు లబోదిబో మంటున్నారు. గ్రామానికి చెందిన దివ్యాంగుడైన మాణిక్యరావు ఇల్లు నిర్మాణం చేపట్టి బేస్మెంట్ గోడలు పూర్తిచేసిన బిల్లులు ఇవ్వకుండా అధికారులు సతాయిస్తున్నారని బాధితుడు బిఆర్ఎస్ నాయకుల ముందు కన్నీళ్లు పెట్టుకున్నాడు. తనకు బిల్లు ఇప్పించవలసిందిగా స్వయానా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన ఫలితం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే గ్రామంలో ప్యారం లతా అనే బాధితురాలకు ముగ్గు పోసి అధికారులు ఇల్లు నిర్మాణం ప్రారంభించుకోవాలని సూచించారు. ఆ బాధితురాలు నిర్మాణం చేసిన తర్వాత అదే అధికారులు తమకు ముందుగా మ్యాపు రాలేదని ఇప్పుడు మీరు నిర్మించుకున్న ఇల్లు ప్రభుత్వం నిబంధనాల కన్నా ఎక్కువ ఉందని బిల్లులు చెల్లించడం సాధ్యం కాదని సమాధానం చెబుతున్నారని బాధితురాలు వివరించారు. ప్రభుత్వం మాటలు తప్ప క్షేత్రస్థాయిలో బాధితులకు న్యాయం చేయకపోగా ఇక ఈ ప్రభుత్వం తమను మోసం చేయడానికి మంజూరు చేశారని బాధితులు అర్థం చేసుకుని ఇల్లు నిర్మించుకోవడానికి ముందుకు రావడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిరుపేదలైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మాజీ జెడ్పిటిసి పడిగేలా రాజేశ్వరరావు, ఉత్నూర్ పాల కేంద్రం అధ్యక్షుడు దొడ్ల రవి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రామారావు, ఆంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రావు, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉద్యమకారులు గొల్ల మల్లయ్య, లక్ష్మయ్య, మైపాల్ రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం క్రాసింగ్ వద్ద అతివేగంగా వస్తున్న రెండు బైకులు డి ఒకరు మృతి కామారెడ్డి వైపు నుండి రెండు బండ్లు అక్కడ నుండే వస్తుండగా క్రాసింగ్ వద్ద ఎత్తుతాండ గ్రామ పంచాయతీకి చెందిన బాదావత్ హర్జ నాయక్ (65) మూలమలుపు వద్ద రాగానే వెనుక నుంచి వచ్చిన బైక్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు మరో వ్యక్తి లాల్ సింగ్ స్వల్ప గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు స్థానికులు తెలిపారు హైదరాబాదు నుంచి వస్తున్న మరో బైక్ వ్యక్తి స్వల్ప గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు స్థానికులు తెలిపారు ఇతని మరణానికి కారణం అతివేగం అని మూలమలపే కారణమని స్థానికులు అన్నారు



## గడపగడపకూ బిజెపి ప్రచారం

ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్ ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం గ్రామంలో గడపగడప ప్రోగ్రాం ని ప్రారంభించిన ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ఆయనతోపాటు జిల్లా అధ్యక్షులు కులచారి దినేష్ పాల్గొన్నారు దినేష్ మాట్లాడుతూ తెలంగాణలో మార్పు రావాలి బ్రతుకులు మారాలి అని కులచార దినేష్ అన్నారు గత ఎలక్షన్లో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన హామీలు హామీలుగానే మిగిలిపోయినయని ఆయన గుర్తు చేశారు అని ఆయన నినాదం పలికారు పది సంవత్సరాల పాలల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదని ఎక్కడ చేసినా గొంగడి అక్కడే ఉందని ఆయన అన్నారు మరో మాట చెప్పాలంటే రెండు సంవత్సరాల గడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు చెప్పుకుంటూ నే పోతుంది గాని నెరవేర్చిన దాఖలాలు లేవని ఆయన అన్నారు .గడపగడప ప్రోగ్రాంలో మన ప్రధానమంత్రి 11 సంవత్సరాలు గడిచిన ఆయన ఎలాంటి అవినీతికి పాల్పడకుండా ప్రజల పట్ల రైతుల పట్ల ఆయన చేస్తున్న సేవలను ప్రజలు మర్చిపోరని ఆయన గుర్తు చేశారు అన్నదాతకు అండగా బిజెపి నిలిచి అన్నదాత అకౌంట్లో ఆరు నెలలకు ఒకసారి వారికి పంట రుణ మందిస్తుందని సూర్యనారాయణ అన్నారు గడపగడప ప్రోగ్రాంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ మాజీ అధ్యక్షులు నాయుడు రాజన్న కె.పి రెడ్డి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి%ఎ% అశోక్ ఉంగరాల శ్రీనివాస్ గోపి రాజు వాసు బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ అమలు చేయాలి



మోర్తాడ్ ఆగస్టు 03( ప్రజా జ్యోతి) కేంద్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ తప్పకుండా అమలు చేయాలని మోర్తాడ్ డి ఎస్ ఎస్ ఉపాధ్యక్షుడు ఎం గంగాధర్ ఎం రాజేందర్ డిమాండ్ చేశారు ఆదివారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడారు భారత రాజ్యాంగం వర్ధిల్లాలి మనువాదం నశించాలని బీసీ 42% శాతం రాజ్యాంగబద్ధం న్యాయమైనయి కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్ లో చేర్చాలి బీసీలకు వాటా న్యాయమైన డిమాండ్ కేంద్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లు అమలు చేసి తీరాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి జాంబవ చమార్ కార్యదర్శి బి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ లో చనిపోయిన శ్రీనివాస్ కు 5 లక్షల ఎక్స్‌గ్రేషియా



ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి ఇందల్వాయి మండల కేంద్రంలోని చంద్రాయన్ పల్లి గ్రామంలో గత సంవత్సరం క్రితం గల్ఫ్ లో చనిపోయిన బొండ్ల శ్రీనివాస్ కు చనిపోయిన వారికి ఎన్నారై తరఫున బొండ్ల శ్రీనివాస్ భార్య %ఎశీఅఎశ్రీఖ% సుజాత అకౌంట్లో 5 లక్షల రూపాయలు బ్యాంకులో వేయడం జరిగింది సుజాత ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలపడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఎమ్మెల్యే గుర్తు చేశారు ప్రతి ఒక్కరిని ఆదుకుంటుందని ఎమ్మెల్యే అన్నారు అరుగులు గ్రామంలో జరిగిన ఓ సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రతి ఒక్కరిని ఆదుకుంటుందని సన్నబియమే గాని ఉచిత బసే గాని రైతు భరోసా గాని ప్రతి ఒక్కరిని ఆదుకుంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నవీన్ కాంగ్రెస్ విలేజ్ సీనియర్ నాయకులు గడ్డం గంగారెడ్డి కుమ్మరి గంగాధర్ మురళి తదితరులు పాల్గొన్నారు

## అథ్లెటిక్స్‌లో విద్యార్థుల సత్తా



రెంజల్, ఆగష్టు 03(ప్రజాజ్యోతి): జిల్లా అథ్లెటిక్స్ క్రీడా పోటీలలో రెంజల్ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల విద్యార్థినీలు సత్తా చాటారు.ఇటీవల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ క్రీడా పోటీలను నిర్వహించారు.అండర్ 18 విభాగంలో షాట్ పుట్ మరియు లాంగ్ జంప్ లో గోల్డ్ మెడల్ సాధించారు.లాంగ్ జంప్ లో మరో విద్యార్థి కాన్షియపతకాన్ని చేజిక్కించుకున్నారు.అండర్ 18 విభాగంలో ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకొని ఔరా అనిపించారు.రాష్ట్ర అథ్లెటిక్స్ క్రీడా పోటీలకు ఇద్దరు విద్యార్థినీలు ఎంపిక అయినట్లు ఫిజికల్ డైరెక్టర్ భాగ్యశ్రీ,పిఈటి శ్యామల తెలిపారు.క్రీడా పోటీలలో సత్తా చాటిన విద్యార్థినీలను ఆదివారం పాఠశాల ప్రిన్సిపల్ హర్షియా నజామ్,ఉపాధ్యాయ బృందం,సిబ్బంది అభినందించి మెమొంటోలను అందజేసి జిల్లా అథ్లెటిక్స్ లో రెంజల్ మండల విద్యార్థులు రాణించడం మండలానికే గర్వకారణం అని కొనియాడారు.

## యోగా కేంద్రం ప్రారంభం

( ప్రజా జ్యోతి) ఆదివారం ఆగస్టు 03 .. నిజామాబాద్ పట్టణ ప్రజలకు ఆరోగ్య యోగా కేంద్రం ఆదివారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందుర్ పట్టణంలోని ప్రెసిడెన్సి కిడ్స్ స్కూల్ పక్కన వినాయక్ నగర్, శ్రీనగర్ కాలనీలో యువ కేంద్రం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శరీరం మనసు ఆరోగ్యంగా ఉండే చోటు యోగతోనే అని అన్నారు కార్యక్రమంలో పంచరెడ్డి లింగం లావణ్య , యోగా మాస్టర్ రంజిత్, భరత్ తదితరులున్నారు



## షబ్బీర్ అలీ పరామర్శ

కామారెడ్డి ప్రతినిధి జూలై 3, (ప్రజాజ్యోతి) కామారెడ్డి పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజు హనుమండ్ల రాజు భార్య అనారోగ్యంతో గత సంవత్సరం నుండి హైదరాబాదులో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మరణించింది. మరణించిన వార్త తెలియగానే తెలంగాణ రాష్ట్ర సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హనుమండ్ల రాజు ఇంటికి వచ్చి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. గత పోయిన ఐదు సంవత్సరాల క్రితం ఆయన యొక్క వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేసి ఓడిపోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో ఒక మంచి మహిళా నాయకురాలు ను కోల్పోవడం జరిగిందని షబ్బీర్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రాజు కుటుంబానికి మరియు ఆయన కుమారునికి అండగా ఉంటానని వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మసూద్. గురుకుల శ్రీనివాస్. గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి. మాజీ చైర్మన్ పున్న రాజేశ్వర్. మెడికల్ రాజు. ఆనంద్. జమీల్. లక్కపది గంగాధర్. కాంగ్రెస్ నాయకులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అండర్ 19 వాలీబాల్ పోటీలు




భిక్కనూరు ఆగస్టు 3( ప్రజా జ్యోతి) భిక్కనూరు మండల కేంద్రంలో ఆదివారం క్రీడా భారతి ఆధ్వర్యంలో అండర్ 19 వాలీబాల్ మండల స్థాయి పోటీలు జరిగాయి.అందులో గెలుపొందిన వారికి మెమొంటోలని అందజేశారు.క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని ,ఆర్యవైశ్య సంఘం భిక్కనూరు పట్టణ అధ్యక్షుడు రాజమౌళి తెలియజేశారు . క్రీడాకారులకు ఎల్లప్పుడూ తను అండగా ఉంటానని, చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని ఆయన తెలిపారు.

## వైభవంగా శివ గీతా యజ్ఞం



భిక్కనూరు ఆగస్టు 3 (ప్రజా జ్యోతి) బిక్కనూర్ మండలంలోని శ్రీ స్వయంభు సిద్ధ రామలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం శివ గీత యజ్ఞం వైభవంగా నిర్వహించారు.శివ గీత ప్రచార సమితి ప్రతినిధులు గణేష్ శర్మ ఆధ్వర్యంలో యజ్ఞం చేశారు .ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు . భక్తులు యజ్ఞంలో పాల్గొన్నారు స్వామి వారి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సకాలంలో కురవాలని, పాడి ,పంటలు బాగుండాలని ఈ యజ్ఞం చేసినట్టు తెలిపారు.

## మాచపూర్‌లో చోరీ



ఎల్లారెడ్డి ఆగస్టు- 3(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మండలం మాచాపూర్ గ్రామంలో తాళం వేసి వున్నా ఇంట్లో దొంగలు పడినట్లు ఎస్ఐ.బొజ్జ మహేష్ తెలిపారు. ఆదివారం ఎస్ఐ కథనం ప్రకారం బైరం జెకోబ్ కూలి పని చేసుకుంటూ..అంకోల్ క్యాంప్లో నివాసం ఉన్నా కొడుకు ఆరోగ్యం బాగోలేకపోవడంతో భార్య, భర్తలు ఇంటికి తాళం వేసి వెళ్లారు. వారి ఇంటి తాళాలు పగులకొట్టినట్లు శ్రీనివాస్ తన అన్నకు సమాచారం ఇచ్చాడు. జెకోబ్ వచ్చి చూస్తే బీరువాలో ఉంచిన తులం గోల్డ్ చైన్, అద్దతులం ఉంగరం పోయినట్లు తెలుసుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు.



# బంజారుల సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ

**-గ్రామాల్లో ప్రారంభమైన తీజ్ వేడుకలు**

**-తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు**

**-బావులు, చెరువుల్లో మొలకల బుట్టలు నిమజ్జనం**

నాగిరెడ్డిపేట్,ఆగష్టు03(ప్రజాజ్యోతి): గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ప్రతీక తీజ్. సాంకేతిక యుగంలోనూ గిరిజనులు తమ కట్టుబాట్లు, జీవన విధానాన్ని తప్పకుండా పాటిస్తున్నారు. ప్రతి శ్రావణమాసంలో నియమ నిష్ఠలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దాదాపు తొమ్మిది రోజులపాటు పెండ్లికాని యువతులు, మహిళలు బుట్టల్లో గోధుమలు, శనగలు అలికి ఆలయం వద్ద పందిళ్లపై పెడతారు. రోజూ వాటికి నీరు పోస్తూ.. కూడళ్ల వద్ద ఆడిపాడుతారు. ఈ సందర్భంలో వేషధారణ, చేసే నృత్యాలు విభిన్నంగా, ఆకట్టుకునే విధంగా ఉంటాయి. చివరి రోజు మొలకల బుట్టలను బావులు, చెరువుల్లో నిమజ్జనం చేయడంతో వేడుక ముగుస్తోంది. ఈ వేడుకలతో తండాలు, గూడేలు, పల్లెల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరియనుంది. దీంతో ఆడపడుచులకు పెండ్లిళ్లు అవుతాయని, పంటలు సమృద్ధిగా పండుతాయని గిరిజనుల నమ్మకం.

## తొమ్మిది రోజుల పండుగతో అంకురార్పణ

తొమ్మిది రోజులపాటు నిర్వహించే తీజ్(మొలకలు) దాటుడు పండుగ (సీత్లా భవాని పండుగ)తో గిరిజనులు అంకురార్పణ చేస్తారు. శనివారం ఎల్లారెడ్డి లోని ఆల్ ఇండియా బంజారా భవన్ లో గోధుమ విత్తనాలతో బుట్టలను అల్లి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ పండుగను ప్రారంభించారు. ఈ పండుగ రోజున గిరిజనుల ఆరాధ్యదైవమైన సీత్లా భవాని ఏడు ప్రతి రూపాలకు తండా ఆడపడచులతో క్షీరాభిషేకం చేయిస్తారు. అనంతరం ప్రత్యేక పూజలు చేస్తారు. అమ్మవార్లకు ప్రత్యేకమైన జొన్నలు, కందులతో చేసిన నైవేద్యం సమర్పించి మేకలను బలి ఇస్తారు. అనంతరం అమ్మవారి నైవేద్యాన్ని తండాల్లోని మూగజీవాలపై చల్లుతారు. ఇలా చేస్తే తండాల్లోని పశు వులు, జీవాలకు ఎలాంటి రోగాలు దరిచేరవని, వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని గిరిజనుల విశ్వాసం. అనంతరం గిరిజనులు సామూహిక వనభోజనాలకు వెళ్తారు. తండాల్లోని పెళ్లికాని యువతులు నానబెట్టిన నవధాన్యాలు మొలకెత్తేందుకు ప్రత్యేకంగా తయారు చేయించిన బుట్టలలో ఆవుపేడ ఎరువుగా వేస్తారు. ఆ బుట్టలను తండాల్లోని ఆలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన పందిళ్లపై పెడతారు. తొమ్మిది రోజులపాటు ఉదయం, సాయంత్రం పెళ్లికాని యువతులు గిరిజన ఆటాపాటలతో నీరు పోస్తారు. అనంతరం పందిరి సమీపంలో ఏర్పాటు చేసిన ఊయలలో ఊగుతూ పాటలు పాడుకుంటూ ఆ ప్రాంతం వద్దే ఆ యువతులు నిద్రపోతారు. అయితే తీజ్ పండుగలో పెళ్లికాని యువతులు ప్రత్యేక పూజలు చేయడం మూలంగా కచ్ఛితంగా ఆడపడుచులకు పెళ్లిళ్లు అవుతాయని తండావాసుల నమ్మకం.

## బుట్టలో మొక్కల పెంపకం..

తీజ్ పండుగలో భాగంగా బుట్టలలో మొలకలను పెంచేందుకు రైతులకు సాగుపై శాస్త్రీయంగా అవగాహన ఉండడంతో వారి సలహాలు, సూచనలు యువతులు పాటిస్తూ మొక్కల పెంపకానికి కృషి చేస్తారు. మొలకల బుట్టలో చల్లిన నవధాన్యాలను తొమ్మిది రోజులపాటు పెంచి పోషిస్తారు. ఈబుట్టలో పెరిగిన నవధాన్యాలతో ఏ విత్తనం బలంగా పెరిగిందో పరీక్షిం చి అదే పంటను చేయాలని పూర్వం తండా పెద్దలు నిర్ణయించేవారు. అవగాహన లేకుండా పంటను వేసి నష్టపోకుండా ఉండేందుకు ఈ పండుగ రూపంలో గోధుమ మొలకలను పెంచుతారు.

### కోలాహలంగా నిమజ్జనం

బుధవారం నుంచి తీజ్ పండుగ ప్రారంభమై తొమ్మిది రోజులపా టు పూజలందుకున్న మొలకల బుట్టలను చివరి రోజైన పొలాల అమవాస్య రోజు ఉదయం పందిరిపై ఉన్న బుట్టలను కిందికి దించి ప్రత్యేక పూజలు చేస్తారు. తండా కూడలిలో బతుకమ్మ మాదిరిగా పెట్టి డప్పుచప్పుళ్లతో గిరిజన సంప్రదాయ నృత్యాలు చేస్తారు. తీజ్ పండుగలో చివరి వేడుకను ప్రధాన ఘట్టంగా భావిస్తారు. బుట్టల్లోని మొలకలను తొలిగించి పురుషుల తలపాగలో పెట్టడం విశేషం. మొక్కలను తొలిగించిన బుట్టలను సమీప వ్యవసాయ బావులు, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. సోదరులు పెళ్లికాని యువతుల కాళ్లను కడిగి వెంట తెచ్చుకున్న ఆకుకూరలు, జొన్నరొట్టెలు భుజించి ఇంటిదారి పడుతారు.







# సంక్షేమమే.. సంకల్పం

## లబ్ధిదారుల సొంతింటి కలకు ఎమ్మెల్యే మదన్ మోహన్ సహకారం

### లబ్ధిదారుల ఖాతాలో నిధులు జమ

### హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

### అభివృద్ధి పథంలో పైలెట్ గ్రామాలు

### పేదల స్వగృహ కలను సహకారం చేసిన ఇందిరమ్మ ఇల్లు

ఎల్లారెడ్డి ఆగస్టు 3 (ప్రజా జ్యోతి ) ఇందిరమ్మ ఇండ్ల మంజూరితో పేద కుటుంబాల్లో పెద్ద పండుగ సంతోషాలు కనిపిస్తున్నాయి. పేద కుటుంబాలకు కూడు.. గూడు... మంచినీరు... ఈ మూడు ఉంటే చాలు సంతోషంగా కుటుంబాన్ని పోషించుకుని ఆలోచన విధానంతో అనేక కుటుంబాలు ఉంటాయి. పేద సంక్షేమం పట్ల తెలంగాణ ప్రభుత్వం తమ నిబద్ధతను చాటింది పేద ప్రజలకు సొంతగృహం కలగలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం పోశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతమని ఇటీవల స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అసెంబ్లీ సాక్షిగా నియోజకవర్గంలో ఉన్న సమస్యలను విన్నిబుచ్చుకున్నారు. ప్రజా సంక్షేమమే ఎమ్మెల్యే మదన్మోహన్ సంకల్పంతో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను పేద కుటుంబానికి పెద్ద పండుగన వాతావరణం కల్పిస్తున్నారు. వారికి ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసి సహకరిస్తుందని ఆలోచనతో పది సంవత్సరాలుగా కాళ్లు కాయలు కాపలా ఎదురుచూసిన గత పాలకులు పట్టుమని ఒక ఇల్లు కూడా మండలంలో మంజూరు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ రాజ్యంలో కుల మతాలకతీతంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతుంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నేరవేర్పడంలో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం గృహాలకు ఉచిత కరెంటు తోపాటు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిర్మాణాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అరులైన ప్రతి కుటుంబానికి పక్క ఇండ్లు మంజూరు చేయాలని సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఎప్పటికప్పుడు అధికారులతో పార్టీ ముఖ్య నాయకులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి. ప్రతి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు జరగాల్సిన పనుల గురించి ఆరా తీస్తున్నారు. దశాబ్దల కాలంగా మండలంలో ఒక ఇల్లు కూడా ప్రభుత్వం కాకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మండల ప్రజలు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం వైపు ఎదురుచూస్తున్న విషయాన్ని గుర్తించిన శాసనసభ్యులు మదన్ మోహన్ రావు, ప్రతి గ్రామంలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మించడమే లక్ష్యంగా ఎంచుకున్నారు. ఈ క్రమంలో మండలంలోని మల్లాయిపల్లి గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేసి ఆ గ్రామంలో పక్క ఇల్లు లేని వారందరికీ ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారు. ఇప్పటికీ పలువురు లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను స్లాబ్ లెవెల్ వరకు తీసుకోవచ్చారు. సకాలంలో ఇంటి నిర్మాణం బెడ్ లెవెల్ వరకు పూర్తికాగానే వారికి లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వం మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు బిల్లును వారి ఖాతాలోకి జమ చేయడంతో లబ్ధిదారుల కళ్ళలో ఆనందం చిగురించింది. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహకారంతో పక్క ఇంటి నిర్మాణం చేపట్టగలుగుతున్నామని లబ్ధిదారులు సంతోషంతో చెబుతున్న మాటలు వారి కళ్ళలో ఆనందం వెలకట్టలేనిది.

### వారానికి ఒకసారి నిధులు విడుదల

ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలోకి డబ్బులు జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది ఇప్పటికే లబ్ధిదారుల ఎంపిక మొదటి విడతల్లో పూర్తయింది పలువురు లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను ప్రారంభించారు మరికొందరి నిర్మాణ ప్రారంభానికి ప్రోత్సహించేందుకు పంచాయతీ అధికారులు స్వయంగా ముందుకు వస్తున్నారు.

### బాధ్యతలు అధికారుల డ్యూటీ

ఈ పథకం అమలులో పంచాయతీ సెక్రెటరీ, వార్డు అధికారులు హౌసింగ్ ఇంజనీర్లు, జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్లు, ఎంపీడీవోలు, కమిషనర్లకు స్పష్టమైన బాధితులు కేటాయించారు. పంచాయతీ సెక్రెటరీ వార్డు అధికారులు గృహ నిర్మాణ తనిఖీలు, ఆధార్, బ్యాంక్, ఖాతా, ధ్రువీకరణ, ఇంటి నిర్మాణం నాలుగు దశలో పరిశీలన చేయాలి నివేదికలను అధికారులు ఎప్పటికప్పుడు వ్యవహరిస్తున్నారు.

### కనిపించే దేవుడు ఎమ్మెల్యే మదన్ మోహన్

**(సభావట్ విజయ హాజీపూర్ తండా)**



పూరి గుడిసెలో నివసిస్తున్న మాకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది. దీంతో పక్క ఇల్లు నిర్మించుకునే అదృష్టం కలిగిందని లబ్ధిదారు సభావత్ విజయ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ సహకారం ఎన్నటికీ మర్చిపోమని ఆమె తెలిపారు. గుడిసెలు దేవుని పూజించి వరం కోరితే ఇస్తారో లేదో కానీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నివసించే దేవుడయ్యాడని ఆమె అన్నారు. సహకరించిన గ్రామ మండల స్థాయి నాయకులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఏంటో కాళ్లకు కట్టినట్టు చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకులకు ఆమె అభినందనలు తెలిపారు.

### ఎల్లారెడ్డి ఎమ్మెల్యేకు రుణపడి ఉంటా

**(పాపిగల సత్యవ్వ రుద్రారం)**



పేద కుటుంబానికి చెందిన తాము అనేక సంవత్సరాలుగా రేకుల షెడ్డులోనే నీవాసము ఉంటున్నాము. నాకు ముగ్గురు కొడుకులు ఉన్నారు. పెద్దకొడుకు వివాహం అయింది. వర్షాకాలం వస్తే ప్రాణాలను వారి చేతిలో పెట్టుకొని జీవిస్తున్న మాకు ఇంద్రమైండు మంజూరు చేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల పాపిగల సత్యవ్వ అన్నారు. కొంత డబ్బుకు తోడుగా ప్రభుత్వం అందిస్తున్న ఐదు లక్షల సహాయంతో పక్క ఇల్లు నిర్మాణాన్ని చేపట్టుకునే అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వంలో దక్కడం తమకు ఎంతో సంతోషంగా ఉందని ఆమె అన్నారు.